చర్చా వేదిక

(శివ పేజీ తరువాయి)

లేదు. అందుచేతనే సామ్రాజ్యవాదం ఉన్నంత కాలం, దోపిడీ విధానం ఉన్నంతకాలం ఇది సాధ్యం కాదు అనే వాదన చేస్తూ ఉంది. "ఏదో ఒక రకమైన ఒప్పందానికి సామ్రాజ్యవాదు లంగీకరించేటట్లు నిర్బంధించవచ్చు అని అయిష్టంగా అంగీకరించేమాటలో (జూన్ 14 లేఖ) కూడా సార్వత్రిక నిరాయుధీకరణ సాధ్యం అనే భావం లేదు.

కాని జనరల్ నిరాయుధీకరణకు సోవియట్ దేశాలు ప్రతిపాదనలు చెయ్యడానికి చైనా జాతీయత్వం అభ్యంతరం పెట్టడం లేదు. "సామ్రాజ్యవాదాన్ని బట్టబయలు చేయడానికి అయుధాల పెనుభూతం యుద్ధన్నాహాలను వ్యతిరేకించడానికి" (జూన్ 14 లేఖ) అట్టి ప్రతిపాదనలను చెయ్యవచ్చునని చెప్పింది. అంటే ఎత్తుగడగా మాత్రమే చెయ్యవచ్చునేనీ, సూత్రమైన నినాదంగా పరిగణించడం ధ్రువ అని పిలి రావం.

ఈ రావాన్ని 1960 మాస్కో మహాసభ ప్రమేయ అంగీకరించ లేదని ఈ క్రిందివాక్యం తెలియ చేస్తోంది. "నిరాయుధీకరణ నేడు ప్రజా సామాన్యం యొక్క పోరాట నినాదంగా, తక్షణ చారిత్ర కపసరంగా తయారైంది. చురుకైన దృఢమైన పోరాటం ద్వారా ఈ ప్రజాభీష్టం సామ్రాజ్యవాదులు లొంగునట్లు చేసితీరాలి."

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం నిరాయుధీకరణను, సామ్రాజ్యవాదాన్ని దోపిడీ విధానాన్ని నిర్మూలించిన తర్వాత సాధ్యమయ్యే అంతిమ లక్ష్యంగా పరిగణించలేదు. నేడే సాధించవలసిన అవసరమూ, అవకాశమూ వున్న పోరాట నినాదంగా ప్రపంచ ప్రజల కిచ్చింది. ఇది సాధించడానికి ఉన్న అటంకాలను సామ్రాజ్యవాదుల మొండి ప్రతిఘటనను దాటిపెట్టలేదు. ఉపేక్ష చెయ్యలేదు. కాని ఆ ప్రతిఘటనను కూడా అదుపులో పెట్టగల బలం ప్రజాశక్తులకున్నదనే హుంకారమీదనే ఈ అందనా ఆధారపడి ఉంది.

సంపూర్ణ నిరాయుధీకరణ కాంతికి ముఖ్యమైన మార్గం అని అనుకుంటే, సామ్రాజ్యవాదం తనంతటతానే ఆయుధాలనుపేక్షిస్తుందనే భ్రమకల్పించి, పీడితప్రజల దృష్టిని పక్కదారి పోరాటాన్ని నిరాయుధీకరణ చేరుతో నీరు కార్చుతుందని జూన్ 14 లేఖలో చైనాపార్టీ నాయకత్వం హెచ్చరించింది.

సామ్రాజ్యవాదం 'తనంతట తాను' ఆయుధాలు పేర్చింపుచుండనవసరమేవాళ్ళని ఎప్పుడూ చేయ. కాని నిరాయుధీకరణ నినాదం విముక్తి పోరాటాలను నీరు కార్చుతుందనడం ద్వారా నిరాయుధీకరణమెడల చైనాపార్టీ నాయకత్వపు విముఖత మరింత స్పష్టంగా తెలియాస్తోంది.

నిరాయుధీకరణ వంటి ఒప్పందం కుదిరి నప్పుడు అగ్రరాజ్యాలు ఆయుధాలు నిర్మూలించాలని. ఉత్పత్తి మానివెయ్యాలని అర్థంగానే అందరూ భావిస్తారు. నిరాయుధీకరణఅనేది స్వతంత్రం కోసం పోరాడుతున్న ప్రజలకు కూడా వర్తిస్తుందని అన్న కమ్యూనిస్టు పార్టీ ఒక్కటీ లేదు. అలా వర్తిస్తుందని వ్యాఖ్యానించడం నిరాయుధీకరణనెపాన తమవైపు మళ్ళించి కప్పిపెట్టు కొనేందుకు మాత్రమే. నిరాయుధీకరణ ఒకుండికి బదిరితే అగ్ర రాజ్యాలతో వాటు దక్షిణవియత్నాం విముక్తి సేన,అంగోలాలోని గెరిల్లా దళాలు ఆయుధాలు విసర్జించవలసి ఉంటుందనే అర్థం చైనాపార్టీ నాయకత్వం చెప్పడం ఉహూం అతీతంగా ఉంది. నిరాయుధీకరణ,స్వాతంత్ర్యపోరాటాలకు అనుకూల పరిస్థితులే పేర్చుతుంది. ఈవిషయంపై కామ్రేడ్ కృష్ణేన్ వివరణ చాలా స్పష్టంగా ఉంది. నిరాయుధీకరణ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలను నిరాయుధుల్ని చేస్తుంది అనడం నిరాధారమైనది. నిరాయుధీకరణ అనేది ప్రపంచంగా అగ్ర రాజ్యాలఆయుధ గారాలకు సంబంధించిన దనే మాట స్పష్టంగా లేదా? సామ్రాజ్యవాదుల యుద్ధ యంత్రం వారి సైనిక శిబిరాలు రద్దు చేయబడితే వలస దేశ ప్రజలకూ, నూతనంగా విముక్తి పొందిన ప్రజలకూ లాభకరం". (పూర్ణ మైత్రి పత్రికా ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూ).

ఈ వసు స్వ కూడా సోవియటుపార్టీ చైనా మాస్కో మహాసభ విధానానికి అనుగుణంగా వున్నది. మాస్కోమహాసభ నిర్ణయాలను వివరిస్తూ కామ్రేడ్ కృష్ణేన్ ఈ విధంగా చెప్పారు:

"నిరాయుధీకరణ కోసం మన పోరాటం ఎత్తుగడ కాదు. మనస్ఫూర్తిగా నిరాయుధీకరణ కోరుతున్నాం. ఈ విషయంలో మన వైఖరి పూర్తిగా మార్క్సిస్టు - లెనినిస్టు విధానమే. గత శతాబ్దపు చివరలోనే ఏంగెల్సు నిరాయుధీకరణ సాధ్యం అన్నారు. అది శాంతికి గ్యారంటీ అన్నారు. మన కాలంలో నిరాయుధీకరణ మొదటిసారిగా అదర్శ యోగ్యమైన లక్ష్యంగా లెనిన్ ప్రతిపాదించాడు. సంపూర్ణ నిరాయుధీకరణకు, అది పెట్టుబడిదార్లు అంగీకరించకపోతే పాక్షిక నిరాయుధీకరణకూ మొదటి సోవియట్ ప్రతిపాదన జినీవా మహాసభలో చెయ్యబడింది.

"యుద్ధాన్ని నివారించడంలో నిరాయుధీకరణకోసం చేసే పోరాటం చాలా ప్రాముఖ్యమైన హంకారం. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఇదిచాలా ఉపయోగపడే హంకారం. ప్రపంచంలోని అత్యధిక ప్రజలు ఈ పోరాటంలో సోషలిస్టు దేశాల పక్షాన ఉన్నారు." (సశేషం)

సంక్రాంతి అభినందనలు

మీరు రాజమండ్రి వచ్చినపుడు

శ్రీనివాస (A. C), శాంతినివాస్

మోడరన్ హిందూహోటల్

అర్డింగ్, భోజనం, కాఫీ, టీ, సులహారాలకు ప్రత్యేకత గలవి

ఫోను నెంబర్లు: 267 503 504 22

SAN శాన్‌పోడక్ట్సువారి 3 గొప్పమందులు SAN

ధాతురత్న — ధాతు నష్టము, శక్తిహీనత.

యోగరత్న — మచ్చలు, పొడలు, కుష్ఠువ్యాధులు.

శూలరత్న — పరిణామశూల, గాస్ట్రిక్ అల్సర్సు.

శ్రీసూర్యఆయుర్వేదనిలయం (రజిస్టర్డు) పిఠాపురం, ఆంధ్ర.

బ్రాంచీలు: 1. రాజమండ్రి - మెయిన్‌రోడ్. 2. ఏలూరు - అన్నదాన సత్రంవద్ద. 3. తాడేపల్లిగూడెం - మెయిన్‌రోడ్. 4. మండపేట - మెయిన్‌రోడ్.

కుటుంబ చిత్రాలు

ఆ దివరి రెండు చిత్రాల్లోనూ కూడా మీకు వుంటోన్న తేడాలు కనిపిస్తున్నాయా? మరి తేడా తీరకపోతే ఆ రెండు చిత్రాలు తుండిన వువ్వులా వాడిపోవలసినంతేనా?

కేవలం మీరు అలా కోరకని మాకు తెలుసు - కాని దేవుడు ఏం జరగకుండాలో ఎవ్వరూ చెప్పలేరు

అందు చిత్రాల్లోని మీకు వుండాలనుకున్నవ్వరు ఒకవేళ మీరు తేడాపోతేనా ఆ చిత్రాలను తీయడానికి సాధ్యపడేలా మీరు తేడూలి అదే దూరదృష్టగలిగి ఏమేరల అక్షరం.

అవసరమైన్తే కాళ్ళకలను తీసుకోడానికి తీరిక తీరికను కూడా వగరగావుంటుంది. కొడుకు చదువు కావచ్చు కూతురు పెళ్లి కావచ్చు, మరేదైనా కావచ్చు అదృష్టమంటూ వూరుకోవద్దు. మొదట తీరిక తీరికను తీసుకుని కాళ్ళకలను మీకు నిర్మాణాన్ని ఏ రకాల కాస్యతలను తీరిక తీరా తీసుకుంటుంది మీ వెనుక అర్సులో తీరిక తీరా ప్రమిసరులుగా మొదట స్థానమివ్వండి!

మీరు ఆరోగ్యంగావుండి సంపాదిస్తూ వున్నప్పుడే—లేకపోతే తీరా లేకపోతే

జీవిత భీమాకు ప్రత్యేకా కుర్రకుటి లేదు

తూలికా చిత్రములు

శ్రీగొల్లపూడి నారాయణ

పూర్వకథ

ఒకవయ్యా. రామయ్య తండ్రి కొడుకులు. పేదరైతులు. అటు అధికారులకుగాని, గ్రామంలో మరొకరికిగాని లొంగకుండా పరువుగా బ్రతుకుతున్నారు.

రైతులు జొన్నకోత ప్రారంభించారు. రైతులు తమ పంటను కాము తినకుండా ఉండేందుకు నిగరాణీ జవాన్లను గ్రామాధికారి పంపాడు. జొన్నలు గుగ్గిళ్ళువేసుకొంటున్న రామయ్య, చంద్రయ్యలనుచూసి, జవాను కోపంతో గుగ్గిళ్ళదుత్తను బూటుకాళ్ళతో తన్నాడు. కోపంతో జవానును వారిద్దరూ చంపి వేస్తారు. గూడులో కమ్మివేస్తారు.

కనకయ్యకు దొంగతనాల్లో భాగంవుందని, అతనిని పిలిపించి రాజాసాహెబ్ బాధిస్తాడు. కొంత ముట్టజెప్పమని రాజాసాహెబ్ బెదరిస్తాడు.

"ఏమిటీ? నేను ఎవరయిందీ తెలియదూ?" ప్రశ్నించాడు లక్ష్మీనాయకుడు.

"తెలియదు" అన్నాడు కనకయ్య.

విస్తుపోయాడు లక్ష్మీనాయకుడు. "ఓరి గజదొంగా? నన్ను ఎరుగవూ?" అన్నాడు.

"తెలియవుంటే చెప్పనూ?" అన్నాడు కనకయ్య. అతడు పూర్తిగా అబద్ధం ఆడుతున్నాడని అవ్వటి వారందరూ గ్రహించారు. రాజాసాహెబ్ కోపంతో తలూపారు.

"ప్రభువుల ఆగ్రహానికి గురికాకు కనకయ్యా..." హితవుచెప్పాడు లక్ష్మీనాయకుడు.

"దేవయినా ప్రభువుల చేతులలో పడక మానవు" అన్నదప్పారావు.

వారిమాటలు వింటూంటే కనకయ్యగుండెలు చెదరిపోతున్నాయి. అయినా పైకి ధైర్యంగానే సమాధాన మిచ్చారు. "నన్ను నరకండి, ముక్కలు చేయండి. నేను దొంగను గాదు. నావద్ద బంగారమూ లేదు" అన్నాడు.

అతడి మొండి సమాధానం విని రాజాసాహెబు భగ్గుమనిపోయాడు "నిజంచెప్పకపోతే నిన్నునరకడంలో అబద్ధంఏమీ ఉండదు" అన్నారు. ఆకోపంలో బుల్లిరాజాను ప్రక్కనదించాడు. హంటరు చేతికిచ్చుకున్నాడు.

కనకయ్య గజగజ వణకాడు.

అప్పారావు అడ్డంనిల్చున్నాడు.

బుల్లిరాజా రాజాసాహెబు కాళ్ళను పెనవేసుకున్నాడు.

"ఆ హంటర్ నాకియ్యి. వాణ్ణి నేనేకొట్తుతా" అన్నాడు వత్తుతూ. అతడి మాటలు ముద్దు వచ్చినయి. రాజాసాహెబు కోపం ఎగిరిపోయింది. బుల్లిరాజాను ఎత్తుకుని ముద్దు లాడాడు.

"నాన్నారూ అంటలు నాకియ్యరూ?" అన్నాడు బుల్లిరాజా.

"యిదిగో నాన్న తీసికో. దీనితో ఆకొంగ పెదవను కొట్టు" అన్నాడు రాజాసాహెబు. హంటరు బుల్లిరాజా చేతికిచ్చాడు. అతణ్ణి ముద్దు పెట్టుకున్నాడు.

అప్పారావు శోకం కలిగించుకున్నాడు. "ప్రభువులు ఆగ్రహాన్ని తగ్గిస్తే అన్నీ చక్కబడతాయి" అన్నాడు.

"ఏమిటది?" అడిగాడు రాజాసాహెబ్.

"తమరొక ప్రక్కకు రాండి. అన్నీ మనవి చేసుకుంటాను" అన్నాడు అప్పారావు. ఇద్దరూ కలిసి కొద్దిదూరం వెళ్లారు. రెండు నిముషాలు రహస్య సమాలోచన జరిపాడు.

"లక్ష్మీనాయకా" పిలిచాడు రాజాసాహెబు.

లక్ష్మీనాయకుడు చేతులు జోడించి నిలబడి "స్వామీ ఏమిటి శెలవు" అన్నాడు.

"భీమా నాయకుడు తెలుసట్రా?" అడిగాడు రాజాసాహెబు.

"తెలియదు సామీ"

"వాణ్ణి అర్జెంటుగా రమ్మనిచెప్పు"

"దత్తం సామీ" అన్నాడు లక్ష్మీనాయకుడు. భీమానాయకుడు బందిపోటుదొంగ. అతణ్ణి రప్పించడంలో గల ఆంతర్యం కొంతవరకు ఊహించుకున్నాడు కనకయ్య. అతడి గుండెలు పీరయిపోతున్నాయి. నిలువునా వణికి పోతున్నాడు.

"యింకా నిల్చున్నావేరా కుక్కా. పో బయటకు" అనరిచాడు రాజాసాహెబ్.

ఆ అదరింపుతో కనకయ్య యదిలుకుని పోయాడు. నెమ్మదిగా వెనుకకు తిరిగి యింటి దాట పట్టాడు.

"లంజాకొడ్కా అనుభవిస్తావులే వెళ్ళు" అన్న రాజాసాహెబ్ మాటలు. "పీల్చిన ముందాకొడుక్కు అనుభవించక తప్పుతుందా" అన్న అప్పారావు మాటలు వినిపించినయి. తిరిగి చూడకుండా బయటకెళ్ళి పోయాడు.

38

రామయ్య కొత్త పోరు లో గూడుదీపి అక్కడ కళ్ళంచేరి కయిలు కావిందారు.

కనుచీకటి పడుతూంది. అప్పటిదనుకా కాసలా కూర్చున్న అప్పారావు లేచాడు. కళ్ళంలోకిపోయి రాశిపట్టూరా తిరిగాడు. ఉదయం పంపకాలు చేసుకుందాం" అన్నాడు.

"సరే" అన్నాడు రామయ్య.

రాశికి ముద్రలువేశాడు అప్పారావు. ముద్రలు సరిగా పడిందీ లేనిదీ వంగి తనికి చేశాడు. తర్వాత నిగరాణీ జవానులను వెంట పెట్టుకుని వెళ్ళిపోయాడు.

రామయ్య ప్రాణం ఉసూరుమంది. తాను అరుకాలం కష్టపడ్డాడు. కాకి గద్దను వాలివ్వకుండా కాపాడాడు. కళ్ళంలో రాశిపోశాడు.

ఇప్పుడు అప్పారావు రాశికిముద్రలు వేసి వెళ్ళాంటే అదేదనతో బాధపడ్డాడు. వెళ్ళాన్న వారివైపు చూస్తూ నిల్చున్నాడు.

ఆవిధంగా ఎంతసేపు నిలువబడిందీ తెలియదు చిరకకు.

"రామయ్యా" అన్న పిలుపు వినిపించింది. నమిమలో ఎదురుగా కనుపించాడు చంద్రయ్య.

త్రుళ్ళిపడ్డాడు రామయ్య. "పెంపలకదనే బయలుదేరివచ్చావే?" అన్నాడు.

చంద్రయ్య తనచేతిలో అన్నం మూటను రామయ్య కందించాడు. "రేపు నేనూ నూరిపిడి చేద్దామనివుంది. కళ్ళంబాగు చేద్దామని పెందల కడ బయలు దేరాను" అన్నాడు.

రామయ్య కాళ్ళుచేయి కడుక్కుని భోజనం ముందు కూర్చున్నాడు. అన్నంకలుపు పని తింటున్నాడు.

"ఆగడం మరచేపోయాను. ఆ రోజున గూటిలో పడ్డ పొట్టిజవాను ఏమయ్యాడు రామయ్యా?" అడిగాడు చంద్రయ్య.

నవ్వాడు రామయ్య. ముద్దనోట్లో పెట్టుకున్నాడు.

"ఏమిటీ? బయటపడలేదూ?" తిరిగి ప్రశ్నించాడు చంద్రయ్య

"ఎందుకుపడదూ! ఉన్నదిజానెడు పొదలే కాని గోనెసు జొన్నలచొప్ప కుళ్ళిపోయింది" అన్నాడు రామయ్య.

"వాసన పుట్టలేదూ?"

"పట్నాలో దగ్గరలేదూ?"

ప్రశ్నలు కురిపించాడు చంద్రయ్య.

"ఆ సమయానికల్లా పట్నాలో బయలుదేరి వెళ్లాడు. అతడు తిరిగివచ్చేసరికి కుట్లకంపు కొడుతున్న శవాన్ని సర్దివేశాను. కుళ్ళిపోయిన చెత్తనంతాహుటాహుటిగా"అన్నాడు రామయ్య.

"మంచి పనిచేశావు రామయ్యా. ఇన్ని రోజుల మండి నా కడ్డే ఆదుర్దాగా వుంది. ఏమవుతుందోనని ఒకటే జిజ్ఞాస" అన్నాడు చంద్రయ్య.

"ఆ రోజు రాత్రే కుళ్ళినచొప్పతో సహా చిట్టడవిలోకి మోసుకుపోయి తగులబెట్టివచ్చాను" అన్నాడు రామయ్య.

చంద్రయ్య ఉలుకూ పలుకూ లేకుండా కూర్చున్నాడు. "అన్ని గ్రామాలలో ఇప్పుడు ఇట్లాగే జరుగుతున్నాయిటరే." అన్నాడు.

"ఉం" అంటూ తలూపాడు రామయ్య.

"మొన్న మన ఎమ్మార్వో చెప్పుతూంటే విన్నాను. మన తాలూకాలో సంవత్సరం నిగరాణీ జవానులు కనిపెట్టుకొనేటట్ట" అన్నాడు చంద్రయ్య.

నవ్వాడు రామయ్య. "మనమటికిగానే చేశాం పుంటాడు" అన్నాడు.

"మరి చేయకి గర్వంతరం లేదు."

"నిజమే మరి కష్టపడి కయిలు చేసుకుంటే రాసులకు ముద్ర లేకుండా పోతుంది. కనుక్కుండిపోడూ?"

"మనవాళ్ళు మాత్రం సాహసస్థులా ఏమిటి? మన గ్రామంలో లేదుగాని ఆ ప్రక్క గ్రామాలలో బలే ఉపాయం గనుక్కొన్నారు. ముద్రను చెరగనివ్వకుండా రాశులు తోడుతున్నారు"

రామయ్య ఆశ్చర్యపడ్డాడు. "అదెలా సాధ్యం" అన్నాడు.

"జడ్డిగం కర్రను రాశిలో ఏటవాలుగా గుచ్చి ధ్యానం తీస్తారట. అల్లా చేస్తే ముద్రలూ చెరగవట" అన్నాడు చంద్రయ్య.

ఎగిరి గంతువేశాడు రామయ్య. "మనవాళ్ళు బలే ఉపాయం కనిపెట్టారులే" అని మెచ్చుకున్నాడు. భోజనం చేయడమయింది. చేయి కడుక్కుని లేచాడు.

"మొన్న మా చిన్నమ్మ కొడుకువచ్చాడు. యీ విషయాలన్నీ అతడే చెప్పాడు. రైతులతో పాటు పంపకాలు సర్కారీవారికి గిట్టడం కూడా లేదుట. ఆ ప్రక్క గ్రామం అన్నిటికీ పట్టాలిస్తున్నారట" అన్నాడు చంద్రయ్య.

"మన గ్రామానికిప్పుడే పట్టాలివ్వడం సర్కారీవారికి చాలా కిపాయితీ పుట్టటంలేదు గదా" అన్నాడు రామయ్య.

"కిపాయితీలేదూ మెన్నూలేదు. పక్క దయ్యాలు తోలేడున్నాయి. వాటి అన్నిటి కష్టపులు నిండి సర్కారీకి పాయేపేయిందీ?"

"అంతేనంటావా బావయ్యా"

"కాక ఏముందంటావు.?"

"అయితే మనకూ పట్టాలిప్పు వచ్చుగా"

"యిస్తారు. తొందరపడితే ఎట్లా" అన్నాడు చంద్రయ్య. రామయ్య నగిడీముందు కూర్చుండు.

(మిగతా 6వ పేజీలో)



— సుధాసుని

పండుగ ★ ★ బహుమానం

— శ్రీమతి గుజ్జుల సరళాదేవి

"ఏమండీ అల్లుడిగార్కి ఉత్తరం వ్రాశారా? అపుడే వచ్చిన పత్రికను చదువుతూన్న భర్తను ప్రశ్నించారు శాంతమ్మగారు.

"అఁఆఁ వ్రాశాను. పోస్టులో వేశాను కూడాను" అన్నారు విశ్వనాథంగారు పత్రికలో తలదూర్చే.

"అయితే ఏమి వ్రాశారూ"

"ఏమి వ్రాస్తారేమిటి?" ఎదురుప్రశ్నించారు భార్య పత్రికచదువనివ్వకుండా వ్యర్థప్రశ్నలు వేస్తోందన్న చిరు చికాకుతో.

"అది కాదండీ అమ్మాయిని, అల్లుడినీ నార్లోలాలు ముందేరమ్మని వ్రాశారు కదా? అమ్మాయి పెండ్లయ్యాక తొలి పెద్ద పండగ యిదేనామరీ" శాంతమ్మ అన్నారు, మాతృ సహజమయిన ఆతృతతో.

"అబ్బబ్బా అన్నీవ్రాశానులేవే. మహా నీకే జాగ్రత్తలూ మర్యాదలన్నీ తెలిసినట్లూ"

వతి దేవుని పత్రికాభక్తికి ఎరిగిన శాంతమ్మగారు మారు ప్రశ్న వేయకుండా చిరునవ్వు నవ్వుతూ వంటింట్లోకివెళ్ళిపోయారు.సంతోషం కాదూమరి, అమ్మాయి పెండ్లయ్యాక తొలిసారి పుట్టింటికిరావడమాయెనూ. అందునా లను ఎప్పుడూ కారదను విడిచి వుండలేదు. అలాటిది ఎన్ని నెలలు గడిచాయి - రాబోయే కూతుర్నీ అల్లుడ్నీ - వారి కాపురాన్ని గురించీ అల్లిబిల్లి తలపులు అలలవలె మహాసభలో తేలిపోతూండగా వంట ముగించి హాల్లోకి వచ్చారు శాంతమ్మగారు.

అప్పుడే భర్తపత్రిక ముగించి ప్రక్కనున్న టేబిల్‌పై పడవేస్తూ పడక కుర్చీలో వ్రాలాడు. ఏకోఆడగడానికి సందేహిస్తున్నదా అన్నట్టున్న భార్య ముఖపైఖరిని 'ఏమిటని' కళ్ళలోనే ప్రశ్నించాడు.

"ఏమీలేదండీ. అల్లుడు మనయింటికి యిదే మొదటిసారి రావడంగదా? పండుగ్గా ఏమి బహుమానం యిద్దామనుకున్నారు?"

"ఏమిద్దామంటావు? అయినా మనయిష్టం ఏవుంది. ఆతను ఏది కోరుకుంటాడో మరి, అయినా యింతకూ వాళ్ళను రానీయండు"?

"వాళ్ళురాక ఎక్కడికి వెళ్తారూ! అయినా మనం యిచ్చేది ఏదీ అనుకోకుండా అప్పటికప్పుడు పీంచేయగలం"?

"చేయడానికి ఏంకావాలేం: చేతిలో డబ్బుంటే దాటు కొండమీద కోతైనా మిగివస్తుంది".

"అదే నేననేదీనూ. డబ్బు చూచారాఅని".

"బ్యాంకులో వుందిగనుకనా యిద్దే వ్రాశీ-కు రావడానికి. అమ్మాయిని కానీ అల్లుడ్ని పంచడం అయినా యెంత కావాల్సొస్తుందేమిటీ?"

"కావడ్డా మరీ అరమవడం చెలో వందా బట్టలూ, చాక్లీటూ యితర వస్తువులూ మరో వందా, ఆపైన మనం ఇచ్చే బహుమానాన్ని బట్టి మిగిలిందీ".

"అల్రో చాలాపెద్దలిస్టే చదివేవే, ఇంతకూ బహుమానం ఎంతలోదీ - ఏమిటీ"

"అమ్మాయి చూపుగారుపెండ్లిలోనే రేడియో పెట్టుకు గునికాడా మరి - యీ సారయినా కొని పెట్టకపోతే భగ్గు మనదూ మరి? అసలే ఆయనగార్కి ముక్కుమీదే వుంటుది కోపం."

"రేడియో అంటేమాటలా,నాలుగైదు వందలేనాలేందే ఓ మోస్తరు రేడియో రాదు గదా? చౌకరకం కొని పెట్టే బావుండదు. ఖర్చంతా ఎంత లేదన్నా దాదాపువేయి రూపాయలకు గిట్టుకునేట్టుందే ఏం చేద్దాం చెప్మా" విశ్వనాథం గారి కనుబొమలు సాలోచనగా ముడిపడ్డాయి.

"అద్సు వెయ్యిరూపాయలేంటి నాన్నారూ" అప్పుడే వీధిలోంచి లోపలికి వచ్చిన విశ్వనాథం గారబ్బాయి భాస్కర్ ప్రశ్నిస్తూ కూర్చున్నాడు.

శాంతమ్మగారు తలవంచు కూచ్చున్నారు.

'అదేరాఅబ్బాయిపండక్కు అమ్మాయి, అల్లుడు వస్తున్నారా మరి, ఏదో యిద్దరికీ బట్టలూ, పండుగ బహుమానంగా రేడియో అంకా అద్సు వేయిదాకా అయేట్టున్నదే అని అంటోంది మీ అమ్మ."

"నాన్నగారూ! రేడియో యిపుడే కొనివ్వకపోతే ఏని జరుగదా? యిపుడు మన దగ్గర డబ్బేమీ లేదుగదా! అంతమొత్తం ఎక్కడ అప్పుచేద్దాం? ఏదోవంకుగఅంటే సరదాగా గడపడం యధాశక్తి బట్టలు పెట్టడం వరకూ దావుంటుంది. కానీ అర్థంలేని ఆచారాలతో శక్తికి మించిన డాంబికాలతో అప్పులపాలై అడుగు పడకానికి పెళ్ళరం ఏమంతమంచిది? అధిక అడంబరాలూ, అతిమర్యాదలవల్లేగదా తాతగారి యావదాస్తీ మార్వాడీల చేతుల్లోకి మారింది. యీ రోజున మనం లెక్కలకన్నం మీదా ఆధారంలేని పక్షంమయ్యిందీ..."

"బాబూ... అవు నీ పునస్యాసం. వారికి మంచిదని తోచిందేదో వారు చేశారు. పెద్దవారిని విమర్శించే హక్కు మనకు లేదు." శాంతమ్మగారు బాబు సంభాషణను మధ్యలోనే త్రుంచి వేస్తూ మందలించారు.

భాస్కరం తల్లివైపు చూస్తూ సవినయంగా "అమ్మా! పెద్దవార్ని విమర్శించడం నాఉద్దేశ్యం గాదు. గతంలోంచి గుణపాఠం తీసుకోవడం మన కనీస కర్తవ్యమని చెప్పడమే నాఉద్దేశ్యం. ఏకగర్భ జనితుల మయిన కారద అంటే నాకు ప్రేమలేదా అమ్మా? కారద పంపోషిస్తే నాకు సంతోషం కాదా అమ్మా! అందుకనేకదామనకు తలతుమించిన సంబంధమయినా. దాని మామగారి గొంతెమ్మకోర్కెలన్నీతీర్చడం. మనశక్తికి మించినవసయినా కారద కిష్టమనేకదాదానిపెండ్లి కన్ని వ్యయ ప్రయాసల కోర్చిందీ దాని మామగారి ఎత్తిపొడుపులకు తలొగ్గిందీనూ? అనవసర ఖర్చులకు అప్పుచేయడం యిష్టంలేక మీ మనస్సులను నొప్పించానుగానీ వేరు ఉద్దేశ్యమేమీ లేదమ్మా. అయినా మీ అభిప్రాయాలను నే నెప్పుడు వ్యతిరేకించాను గనుక - నేను తొందర పడ్డందుకు క్షమించమ్మా నన్ను" అంటూ మెల్లగా అడుగులువేసుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు భాస్కర్.

బాబు సహృదయతా, చెల్లెలిమీద ప్రేమా, పెద్దలమెడల భక్తి విశ్వాసాలు ఎరిగి కూడా మందలించి నొప్పించినందుకు శాంతమ్మగారు తనను తనే నిందించుకుంటూ నెమ్మదిగా లేచి వెళ్ళారు లోపలికి వడ్డించడానికి.

అక్కడే పడక్కుర్చీలో వరుకున్న విశ్వనాథంగారు గతాన్ని నెమరువేసుకుంటూ బాబు అన్నదానిలో అనుచితమేమీ లేదే అని తన్ను తాను ప్రశ్నించుకున్నారు.

* * *

ఏమయితేనేం అందరూ ఎదురు చూచిన సంక్రాంతి శుభోదయమయ్యింది. అసలా కాంతం యధాశక్తి బట్టలు పెట్టడం వరకూ దావుంటుంది. కానీ అర్థంలేని ఆచారాలతో శక్తికి మించిన డాంబికాలతో అప్పులపాలై అడుగు పడకానికి పెళ్ళరం ఏమంతమంచిది? అధిక అడంబరాలూ, అతిమర్యాదలవల్లేగదా తాతగారి యావదాస్తీ మార్వాడీల చేతుల్లోకి మారింది. యీ రోజున మనం లెక్కలకన్నం మీదా ఆధారంలేని పక్షంమయ్యిందీ..."

"బాబూ... అవు నీ పునస్యాసం. వారికి మంచిదని తోచిందేదో వారు చేశారు. పెద్దవారిని విమర్శించే హక్కు మనకు లేదు." శాంతమ్మగారు బాబు సంభాషణను మధ్యలోనే త్రుంచి వేస్తూ మందలించారు.

భాస్కరం తల్లివైపు చూస్తూ సవినయంగా "అమ్మా! పెద్దవార్ని విమర్శించడం నాఉద్దేశ్యం గాదు. గతంలోంచి గుణపాఠం తీసుకోవడం మన కనీస కర్తవ్యమని చెప్పడమే నాఉద్దేశ్యం. ఏకగర్భ జనితుల మయిన కారద అంటే నాకు ప్రేమలేదా అమ్మా? కారద పంపోషిస్తే నాకు సంతోషం కాదా అమ్మా! అందుకనేకదామనకు తలతుమించిన సంబంధమయినా. దాని మామగారి గొంతెమ్మకోర్కెలన్నీతీర్చడం. మనశక్తికి మించినవసయినా కారద కిష్టమనేకదాదానిపెండ్లి కన్ని వ్యయ ప్రయాసల కోర్చిందీ దాని మామగారి ఎత్తిపొడుపులకు తలొగ్గిందీనూ? అనవసర ఖర్చులకు అప్పుచేయడం యిష్టంలేక మీ మనస్సులను నొప్పించానుగానీ వేరు ఉద్దేశ్యమేమీ లేదమ్మా. అయినా మీ అభిప్రాయాలను నే నెప్పుడు వ్యతిరేకించాను గనుక - నేను తొందర పడ్డందుకు క్షమించమ్మా నన్ను" అంటూ మెల్లగా అడుగులువేసుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు భాస్కర్.

బాబు సహృదయతా, చెల్లెలిమీద ప్రేమా, పెద్దలమెడల భక్తి విశ్వాసాలు ఎరిగి కూడా మందలించి నొప్పించినందుకు శాంతమ్మగారు తనను తనే నిందించుకుంటూ నెమ్మదిగా లేచి వెళ్ళారు లోపలికి వడ్డించడానికి.

అక్కడే పడక్కుర్చీలో వరుకున్న విశ్వనాథంగారు గతాన్ని నెమరువేసుకుంటూ బాబు అన్నదానిలో అనుచితమేమీ లేదే అని తన్ను తాను ప్రశ్నించుకున్నారు.

* * *

ఏమయితేనేం అందరూ ఎదురు చూచిన సంక్రాంతి శుభోదయమయ్యింది. అసలా కాంతమ్మగా రింట్లోనే సంక్రాంతి విడిది చేసిందా అన్నట్టుంది. తలంటిన తొలుకడలో మెల్లమెల్లన సువాసనలు వెదజల్లే యిన్ని చామంతులను తురుముకుని పట్టు చీరెలు గరగరలాడ వరండాలోకి, వంటింట్లోకి హడావిడిగా తిరుగుతోంది కారద. భర్తయింకా బజారునుంచి రాలేదేమి చెప్మా అని ఎదురుచూస్తూ.

చూస్తూండగానే ప్రసాద్ యింత పెట్టెను ఆటోలోంచి దింపించుకుదిగారు. తన కళ్లలోకే ప్రశ్నార్థకంగా చూస్తూన్న కారదను చూస్తూ సన్నగా యీలవేస్తూ పెట్టెలోని ప్రాన్సిస్టరు రేడియోను టేబిల్‌పై అమర్చి ట్యూన్ చేశాడు.

పున్నమి చంద్రునిలా వక్కు మనాల్సిన కారదమోము ఎవరో యింత మసిపెట్టి పూసినట్లుగా మారిపోయింది. ట్యూన్ చేసిన రేడియోలా కారద మనస్సులోని ఆలోచనలు పరుగు లెత్తాయి. ఎంతలేదన్నా అరేడు వందలకు తక్కువ వుండదీరేడియో. తన నాన్నగారు కొనిస్తారో కొనివ్వరోఅని. కొన్నా చాకది, కొనిస్తారేమోనని, తనే తొరవగా కొనుక్కు వద్దా రన్నమాట! ఎలా అయినా బిల్లు మామగారు చెల్లించకపోతారా అన్న ధైర్యంతో? ఛీ! ఎలాంటి సంకుచిత మనస్తత్వం ప్రసాద్‌ది! తానెంత పొరపడ్డది. అయినా ఆ తండ్రి బిడ్డగారూ! ఎక్కడికి పోతుంది బుద్ధి? ఉక్రోషంతోకళ్ళల్లో సుడులు తిరిగేనీళ్లను దాచ వ్యర్థ ప్రయత్నం చేస్తూ అక్కడి నుంచి భారంగా కదిలిపోయింది.

తెనక్కు తిరిగి చూసిన ప్రసాద్‌కు కారద కనిపించక పోవడంతో ఆశ్చర్యమే వేసింది. మరుక్షణంలో మస్తిష్కంలో ఏదో మెరుపు చటుక్కున మెరసి చిరుదరహాసం పెదవుల మీద మెదలింది.

అందరూ రేడియో చక్కగా వుందని మెచ్చుకున్నారు. కానీ ప్రతివారి హృదయంలోనూ ఏదో అసూయ పిలగా మెదలి హాయమయ్యింది. ఎవరిమటుకు వారే దాన్ని కప్పిపుచ్చుకుని రేడియోను మెచ్చుకున్న